నేటి నుంచి మల్లన్న ఉత్సవాలు

కేతకీ భ్రమరాంబ సహిత మల్లికార్జునస్వామి దేవాలయం

చేగుంట, మార్చి 1: చేగుంట మండలంలోని చందాయిపేటలో శ్రీకేతకీ భ్రమరాంభ సహిత మల్లికార్జునస్వామి ఆలయ 6వ వార్షికోత్సవాలు ఈ నెల 2 నుంచి 5 తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ, యాదవ సంఘం సభ్యులు శుక్రవారం ఒక ప్రకటలో తెలిపారు. శనివారం రుద్ర హోమం, ఆదివారం బోనాలు, గంగ స్నానం, సోమవారం అలంకరణ, మల్లికార్జునస్వామి కల్యాణం, బోనాలు, అగ్నిగుండాలు, మంగళవారం ఎల్లమ్మ, జమదగ్ని కల్యాణోత్సవం, బోనాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. చందాయిపేటలో నిర్వహిస్తున్న మల్లికార్జునస్వామి ఉత్సవాలకు హాజరుకావాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి యాదవ సంఘం నాయకులు ఆహ్వాన పత్రిక అందజేశారు.

అర్హులకు జీరో విద్యుత్ బిల్లులు

రామాయంపేటలో మాట్లాడుతున్న డీఈ రాజేందర్

రామాయంపేట, మార్చి 1: అర్హులైన విద్యుత్ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ ఇస్తామని డివిజనల్ అధికారి రాజేందర్ తెలిపారు. శుక్రవారం రామాయంపేటలో విద్యుత్ సిబ్బందితోపాటు వినియోగదారులతో సమావేశం నిర్వహించారు. తూప్రాన్ డివిజన్‌లో 75వేల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని తెలిపారు. 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వాడితే జీరో బిల్లు వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఏడీఈ సుధాకర్, ఏఈ.పెంట్యా నాయక్ ఉన్నారు.

వెల్దుర్తిలో జీరో బిల్లుల పంపిణీ

వెల్దుర్తి, మార్చి 1: అర్హులైన విద్యుత్ వినియోగదారులకు జీరో బిల్లులు పంపిణీ చేసినట్లు ఏఈ వెంకటేశ్వర్లు తెలిపారు. వెల్దుర్తిలో దరఖాస్తు చేసుకున్నవారి పేర్లు రాకపోతే మళ్లీ ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఇనాం భూములకు పట్టాలివ్వాలి


ఇనాం భూములకు పట్టాలివ్వాలని తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బాధితులు

రేగోడ్, మార్చి 1: ఇనాం భూములకు పట్టాలివ్వాలని రైతులు మండలకేంద్రం రేగోడ్‌లో శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశ్ మాట్లాడుతూ.. మండలానికి చెందిన 40 ఎస్సీ బేగరి కుటుంబాలు ఇనాం భూములపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. పట్టాలు ఇవ్వాలని ఆర్డీవోకు దరఖాస్తు చేసినా.. సమస్యను పరిష్కరించలేదన్నారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ సర్దార్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజ్, బాధితు లు బేగరి శంకర్, మాణిక్యం, శేఖర్, లక్ష్మయ్య, అడివమ్మ, నాగమ్మ ఉన్నారు.

ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

- ప్రభుత్వ, అటవీశాఖ భూములను గుర్తించాలి
- కబ్జాలపై ఫిర్యాదు వస్తే సర్వేయర్లు స్పందించాలి
- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

మెదక్, (నమస్తే తెలంగాణ)/ మెదక్ అర్బన్, మార్చి 1: వ్యవసాయ పొలా ల సర్వే దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సర్వేయర్లను అదనపు కలెక్టర్ వెంకటేశ్వ ర్లు ఆదేశించారు. సర్వే దరఖాస్తులను పూర్తి చేయడానికి క్షేత్రస్థాయిలో పకడ్బందీగా చర్య లు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సర్వే ల్యాండ్ ఏడీ శ్రీనివాస్, రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులతోపాటు సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. భూములను సర్వే చేయాలని వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, సర్వే చేసి, హద్దులను గుర్తించాలని సూచించారు. వ్యవసాయ భూములను సర్వే చేస్తూ ప్రభుత్వ, అటవీశాఖ భూములను గుర్తించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 259 ఎఫ్‌లైన్ దరఖాస్తులు రాగా, 49 దరఖాస్తులను పూర్తి చేస్తామన్నారు. ప్రభుత్వ భూముల గుర్తింపు వేగవంతం చేయాలని సూచించారు. సర్వేలో ఏదైనా సమస్య వస్తే పూర్తి సమాచారం తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని, ఫిర్యాదు వస్తే సర్వేయర్లు తక్షణమే స్పందించాలన్నారు. సర్వేలో హద్దులతోపాటు రెవెన్యూ స్కెచ్, గూగుల్ మ్యాప్ తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. అసైన్డ్ భూముల్లో చేపడుతున్న నిర్మాణాలపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ సర్వే యాక్ట్ అమలు చేయాలన్నారు.

తండ్రిని హతమార్చిన తనయుడు

చంద్రయ్య(ఫైల్)

మనోహరాబాద్, మార్చి 1: తాగుడుకు బానిసై జులాయిగా తిరుగుతున్న కుమారుడిని పనిచేయాలని మందలించిన తండ్రిని హతమార్చిన ఘటన మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కూచారంలో శుక్రవారం జరిగింది. ఎస్సై కరుణాకర్ రెడ్డి కథనం ప్రకా రం.. ప్రశాంత్ తాగుడుకు బానిసై జులాయిగా తిరుగుతున్నాడు. కష్టపడి పని చేసుకోవాలని చంద్రయ్య(48) నిత్యం మందలించేవాడు. దీంతో వీరిద్దరి మధ్య గొడవలు జరిగేవి. గురువారం ఫ్యాన్ విషయంలో ఇద్దరి మధ్య గొడ వ జరిగింది. దీంతో ప్రశాంత్ ఆవేశంతో ఇంట్లో ఉన్న గొడ్డలి కర్రతో చంద్రయ్య తలపై కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. చంద్రయ్యను వెంటనే తూప్రాన్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తరలించాలని సూచించారు. కానీ, చంద్రయ్యను దవాఖానకు తీసుకెళ్లకుండా ప్రథమ చికిత్స చేయించుకుని ఇంటికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించి రాత్రి 11 గంటలకు మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బొలేరో బోల్తా పడి డ్రైవర్ మృతి

రామాయంపేట, మార్చి 1: బొలేరో వాహనం బోల్తాపడ్డ ఘటనలో డ్రైవర్ మృతి చెందిన ఘటన రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామ శివారులో గురువారం రాత్రి జరిగింది. ఎస్సై రంజిత్ తెలిపిన వివరాలు.. కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన డ్రైవర్ షేక్ పీర్‌భాషా(55) బొలేరో వాహనాన్ని డ్రైవింగ్ చేస్తూ సంగారెడ్డి నుంచి కామారెడ్డికి వస్తున్నాడు. మార్గమధ్యలో అక్కన్నపేట శివారులో బొలేరో బోల్తా పడడంతో షేక్ పీర్ భాషా అక్కడికక్కడే మృతి చెందాడు. రామాయంపేట పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి, మృతుడి కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు. కుటుంబీకుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ వివరించారు.

'బేటీ బచావో- బేటీ పడావో'పై అవగాహన

రేగోడ్, మార్చి 1: మండలంలోని గజ్వాడ జడ్పీహెచ్‌ఎస్‌లో 'బేటీ బచావో- బేటీ పడావో'పై ప్రిన్సిపాల్ ప్రేమ్‌సాగర్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆడపిల్లల భద్రతతోపాటు ఆర్థిక భరోసా ఇవ్వడానికి అనేక పథకాలు అమలుచేస్తున్నట్లు తెలిపారు. సుకన్య సమృద్ధి యోజన పథకం ప్రయోజనాలు వివరించారు. విద్యార్థులకు గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, ఆడ పిల్లల చదువు, బాల్య వివాహాలు, మహిళల అక్రమ రవాణా, లైంగిక వేధింపులు- రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. చైల్డ్ సెక్సువల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌పై ఫైనాన్షియల్ లిటరీస్ రమేశ్‌వివరించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారిక సభ్యులు కవిత, నాగమణి, ఉపాధ్యాయులు విఠల్, హబీబ్, ఉదయ్ కుమార్, ప్రతాప్, కాంప్లెక్స్ స్కూల్ సీఆర్పీ రవి తదితరులు ఉన్నారు.

వ్యక్తి దారుణ హత్య

నర్సాపూర్, మార్చి 1: ఓ వ్యక్తి దారుణంగా హత్యకు గురైన ఘటన మండలంలోని చిప్పల్‌తుర్తి గ్రామంలో శుక్రవారం జరిగింది. సీఐ జాన్‌రెడ్డి తెలిపిన వివరాలు.. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామానికి చెందిన దుర్గేశ్(28) ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. గురువారం సెల్‌ఫోన్ రిపేర్ చేయించడానికి ఇంటి నుంచి వెళ్లిన దుర్గేశ్ నర్సాపూర్ మండలంలోని చిప్పల్‌తుర్తి సమీప అటవీ ప్రాంతంలో శవమై కనిపించాడు. మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతుడి భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ జాన్‌రెడ్డి తెలిపారు.

వేర్వేరు ఘటనల్లో ముగ్గురు మృతి

చేగుంట, మార్చి 1: నార్సింగి మండలానికి చెందిన ముగ్గురు వేర్వేరు ఘటనల్లో మృతి చెందాడు. నార్సింగి ఎస్సై మహ్మద్ తెలిపిన వివరాలు.. నార్సింగి మండలం శేరిపల్లి గ్రామానికి చెందిన బండారు మల్లేశం (40) చింతపండు కొట్టేందుకు గ్రామంలో కూలీ పనికి వెళ్లాడు. చింతచెట్టుపై నుంచి ప్రమాద వశాత్తు కాలు జారి కిందపడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబీకులు దవాఖానకు తరలిస్తుండగా మల్లేశం మార్గమధ్యలోనే మృతి చెందాడు.

ఉగాండాలో ఉరేసుకుని ఒకరు

నార్సింగి మండలకేంద్రానికి చెందిన తుమ్మ రెడ్డి కరుణకార్‌రెడ్డి(45) రెండేండ్ల క్రితం ఆఫ్రికా ఖండంలోని ఉగాండా దేశానికి వలస వెళ్లి, అక్కడ ఉన్న ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నాడు. ఈ క్రమంలో ఫిబ్రవరి 26న ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తెలంగాణ వలస కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయిందర్ సహకారంతో కరుణాకర్‌రెడ్డి మృతదేహం నార్సింగికి రావడంతో శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

అప్పుల బాధతో ఒకరు..

నార్సింగి మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన తీగులపల్లి సురేశ్(39) స్థానికంగా కూలీ పని చేస్తూ జీవిస్తున్నాడు. అప్పుల బాధతో మనస్తాపం చెందిన సురేశ్ శుక్రవారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.ఆయా ఘటనల్లో మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నార్సింగి ఎస్సై మహ్మద్ తెలిపారు.

కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ధర్నా

రేగోడ్, మార్చి 1: మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే మంజూరు చేయాలని పంచాయతీ కార్మికులు డిమాండ్ చేశారు. శుక్రవారం పంచాయతీ కార్యాయలంలో పలువురు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రభుత్వం స్పందించి వేతనాలు ఇవ్వాలని కార్మికులు కోరుతున్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేయాలి

అల్లాదుర్గం, మార్చి 1 : కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను వెంటనే పంపిణీ చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కంచరి బ్రహ్మం అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కోసం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టి అండగా నిలబడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు నిర్లక్ష్యం చేస్తున్నదని తెలిపారు. మండలానికి సుమారు వందకు పైగా లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు వచ్చి నెలలు గడుస్తున్నా పంపిణీ చేయడం లేదన్నారు. లబ్ధిదారులకు వెంటనే చెక్కులను అందజేసి, పేదకుటుంబాలకు ఆసరాగా నిలవాలని అధికారులను కోరారు.

కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 1: ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు మూడో రోజు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి. జిల్లావ్యాప్తంగా 30 పరీక్ష కేం ద్రాల్లో 7,238 మందికి 6,800 మంది హాజరయ్యారు. జనరల్‌లో 6,587 మందికి 6,208 మంది, ఒకేషనల్‌లో 651 మందికి 592 మంది విద్యార్థులు హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 94శాతం హాజరు నమోదైనట్లు ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి సత్యనారాయణ తెలిపారు.

అంబలి కేంద్రం ప్రారంభం

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 1: జిల్లా కేంద్రంలోని బోరంచమ్మ, సరస్వతీ ఆలయంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని శుక్రవారం మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ భాధ్యులు నారాయణ, బలరాం, వీరేశం, పరమే శ్వర్, అర్చకుడు గణేశ్‌శర్మ పాల్గొన్నారు.

ఆస్తి పన్ను బకాయిలపై 90శాతం వడ్డీ మాఫీ

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 1: 2022 23 ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్ను బకాయిలపై 90శాతం వడ్డీ మాఫీ ఇస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ జానకీరామ్ సాగర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31 వరకు ఆస్తి పన్ను బకాయిలు చెల్లించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న వడ్డీ మాఫీ పథకాన్ని బకాయిదారులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

జూనియర్ లెక్చరర్‌గా శైలజ

చేగుంట, మార్చి 1: మండలకేంద్రం చేగుంటకు చెందిన శైలజ స్థానిక ప్రైవేట్ పాఠశాలలో సోషల్ టీచర్‌గా పని చేస్తూ జూనియర్ లెక్చరర్‌గా ప్రభుత్వ ఉద్యోగం సాధించింది.

మట్టిని తరలిస్తున్న లారీ సీజ్

రామాయంపేట, మార్చి 1 : మండలంలోని పర్వతాపూర్ గ్రామ శివారులో గురువారం రాత్రి అక్రమంగా మట్టిని తరలిస్తున్న లారీని పోలీసులు అడ్డుకుని సీజ్ చేశారు. ఏఈ కుషాల్ తెలిపిన వివరాలు.. పర్వతాపూర్ శివారులోని చెరువు నుంచి లారీలో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో లారీని అడ్డుకుని సీజ్ చేసినట్లు ఏఈ కుషాల్ శుక్రవారం రామాయంపేటలో తెలిపారు.


మేడిగడ్డ ప్రాజెక్టును పరిశీలిస్తున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, తదితరులు

అన్నారం ప్రాజెక్టును పరిశీలిస్తున్న కేటీఆర్

మీడియాతో మాట్లాడుతున్న హరీశ్‌రావు, పక్కన పోచారం శ్రీనివాస్‌రెడ్డి

కేసీఆర్‌పై కోపంతో.. రైతులపై పగబట్టకండి

కాళేశ్వరం ప్రాజెక్టు యాత్రలో బీఆర్ఎస్ నేతలు కడియం, కేటీఆర్, హరీశ్

- మేడిగడ్డకు మరమ్మతులు చేయించి.. నీళ్లను లిఫ్ట్ చేయండి
- 3 పిల్లర్లకు సమస్య వస్తే.. కాళేశ్వరం మొత్తం నష్టపోయిందని బద్నాం చేస్తున్నరు
- రైతులకు కామధేనువు లాంటిది కాళేశ్వరం

'కాళేశ్వరం ప్రాజెక్టు రైతులకు కామధేనువు. అటువంటి కాళేశ్వరాన్ని పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయండి. నీళ్లను వెంటనే లిఫ్ట్ చేసి రైతులకు అందించండి. నల్లగొండ సభలో కేసీఆర్ ఇచ్చిన మాట మేరకు బీఆర్ఎస్ నేతలమంతా మేడిగడ్డకు వచ్చాం. ప్రాజెక్టు రక్షణ చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వమే గోబెల్స్ ప్రచారం నిర్వహిస్తున్నది. దాన్ని అడ్డుకుని ప్రజలకు వాస్తవాలు వివరించేందుకే ఇక్కడికి వచ్చాం. 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 21 పంపింగ్ స్టేషన్లు, 273 కిలోమీటర్ల పొడవైన టన్నెల్స్, 1500 కిలోమీటర్లకు పైగా ఉండే కాలువలు కలిగిన భారీ ప్రాజెక్టు కాళేశ్వరంలో కేవలం మేడిగడ్డ బ్యారేజీలో 3 పిల్లర్లకు సమస్యలు వస్తే రాద్ధాంతం చేస్తున్నారు' అని బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వ వైఖరిని తూర్పారబట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న దుష్ప్రచారంపై వాస్తవాలు ప్రజలకు తెలియజెప్పేందుకు బీఆర్ఎస్ నేతలు శుక్రవారం చేపట్టిన చలో కాళేశ్వరంలో భాగంగా ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు, కడియం శ్రీహరి మాట్లాడారు. కేసీఆర్‌పై కోపముంటే ఆ కోపాన్ని దయచేసి రైతులపై రాష్ట్రంపై చూపవద్దని వారు కోరారు. ఆలస్యం చేయకుండా మేడిగడ్డకు మరమ్మతులు చేయించి రైతులకు సకాలంలో నీళ్లు అందేలా చూడాలని చెప్పారు.

మేడిగడ్డ ప్రాజెక్టును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, తదితరులు


మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎంపీ నామా నాగేశ్వర్‌రావు, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, తదితరులు


ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, వేముల ప్రశాంత్ రెడ్డి, ప్రకాశ్ గౌడ్, కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, గండ్ర వెంకటరమణా రెడ్డి, మాజీ ఎంపీ బి.వినోద్‌కుమార్, దేవీప్రసాద్, తదితరులు


మేడిగడ్డ వద్ద కేటీఆర్, ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, గంగుల కమలాకర్ తదితరులు